క్లుప్తంగా

నేడు ప్రభుత్వ భవనాల ప్రారంభం

జామి: మండలంలోని అలమండలో గ్రామ సచివాలయం,రైతు భరోసా కేంద్రాల నూతన భవనాలను జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు బుధవారం ప్రారంభించనున్నారని ఎంపీడీఓ సతీష్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందని, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులాహ్వానం

గంట్యాడ: మదనాపురం మోడల్ స్కూల్ ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ రామకృష్ణారావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ, బైపీసీ,ఎంఈసీ, సీఈసీ గ్రూపులకు సంబంధించి సీట్లు ఉన్నాయని, 10 వతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓసీ, బీసీ, ఈడబ్ల్యూసీ విద్యార్థులు రూ. 200, ఎస్సీ, ఎస్టీలు రూ. 150 దరఖాస్తు రుసుం చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ప్రవేశాలు 10వతరగతి మార్కుల మెరిట్ ఆధారంగా, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం ఉంటాయని తెలిపారు.

రాజరాజేశ్వరీ దేవికి ప్రత్యేక పూజలు


అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

బొండపల్లి: జ్యేష్ఠ శుద్ధ దశమి హస్తా నక్షత్రాన్ని పురస్కరించుకుని దేవుపల్లి గ్రామంలోని రాజరాజేశ్వరీదేవి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు దూసి శ్రీధర్ శర్మ అమ్మవారిని గౌరీ దేవిగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి పంచామృతాభిషేకాలు, కుంకుమ పూజలు చేశారు.

ఏఎంసీ చైర్మన్‌గా ముత్యాలనాయుడు


వి.ముత్యాలనాయుడు

గజపతినగరం: స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా గంట్యాడ మండలానికి చెందిన వేమలి ముత్యాలనాయుడు రెండోసారి నియమితులయ్యారు. ఇది వరకు చైర్మన్‌గా ఉన్న ఆయన్నే మళ్లీ ఆ పదవి లో కొనసాగిస్తూ ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. వైస్ చైర్మన్‌గా మండల శ్రీనివాసరావు, డైరెక్టర్లుగా ఎం.లక్ష్మునాయుడు, బి.జ్యోతి, కె.కొండమ్మ, తమ్మన్న దొర, జె.నారాయణమ్మ, పి.అప్పలనాయుడు, ఎల్.సత్తిబాబు, కె.రేవతి, చిన్నతల్లి, లక్ష్మి, ఉషాశ్రీ, పావని,మూర్తి నియమితులయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులు అంతా ప్రభుత్వానికి, ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

వైభవంగా శివ, పార్వతుల కల్యాణం


కల్యాణం జరిపిస్తున్న పురోహితులు

వేపాడ: మండలంలోని బానాది గ్రామంలో శివాలయం వార్షికోత్సవం సందర్భంగా పురోహితులు మేడపాటి కిశోర్ శర్మ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి శివ,పార్వతుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. గ్రామస్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేయడంతో పాటు కల్యాణం వీక్షించారు. బుధవారం మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నదానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఖరీఫ్ ప్రణాళికలపై శిక్షణ


వీపీఏలకు శిక్షణ ఇస్తున్న ఏఓ ధనలక్ష్మి

గజపతినగరం: ఖరీఫ్ ప్రణాళికలపై వీపీఏలకు గజపతినగరం-2 రైతుభరోసా కేంద్రంలో ఏఓ ధనలక్ష్మి మంగళవారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులతో మట్టి నమూనా పరీక్షలు చేయించి, వాటి ఫలితాల ఆధారంగా పంటలు సాగు చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. చిరు ధాన్యాల పెంపకం,వైఎస్సార్ యంత్ర సేవా పథకాల గురించి వివరించారు.

సీతారాముల విగ్రహ ప్రతిష్ఠోత్సవం

జామి: మండల కేంద్రంలోని మాధవరాయి మెట్ట కాలనీ వద్ద తిరుపతి దేవస్థానం ఆర్థిక సాయంతో నిర్మించిన రామాలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని మగళవారం ఘనంగా నిర్వహించారు. సీతారాముల విగ్రహాలను గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక హోమాలు చేశారు. సమరసతా సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు వి.అప్పలరాజు, సభ్యులు కోటయ్య, రాము, పోలినాయుడు, రాజు పూజల్లో పాల్గొన్నారు.

సుపరిపాలనకు నాలుగేళ్లు


శృంగవరపుకోట: బైక్‌ర్యాలీలో ఎమ్మెల్యే శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ రఘురాజు, నాయుడుబాబు, చినరామునాయుడు తదితరులు


చీపురుపల్లి: నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు


గజపతినగరం: మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య


గజపతినగరం: ఆస్పత్రిలో రోగులకు పండు, రొట్టెలు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

- వైఎస్సార్‌సీపీ శ్రేణుల సంబరాలు
- సేవా కార్యక్రమాలు చేపట్టిన నాయకులు

చీపురుపల్లి:

ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసి మంగళవారం నాటికి నాలుగేళ్లు పూర్తయింది. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు సంబరాలు నిర్వహించాయి. చీపురుపల్లిలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కేక్ కట్ చేశారు. అలాగే 500 మంది పేదలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతీ వైఎస్సార్‌సీపీ నాయకుడు, కార్యకర్త గర్వపడే విధంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని చెప్పారు. పేదల కోసం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారని స్పష్టం చేశారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. పలాస నియోజకవర్గ పార్టీ పరిశీలకులు కె.వి.సూర్యనారాయణరాజు, చీపురుపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి, మండల నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, బెల్లాన వంశీకృష్ణ, పతివాడ రాజారావు, కరిమజ్జి శ్రీనివాసరావు, ఇప్పిలి గోవింద, బాణాన శ్రీనివాసరావు, కోట్ల వెంకటరావు, తాడ్డి వేణు, శీర అప్పలనాయుడు, పాట్నూరు సన్యాసప్పలనాయుడు, బెల్లాన బంగారునాయుడు, తోట తిరుపతిరావు పాల్గొన్నారు.

రాష్ట్రంలో స్వర్ణయుగం

చీపురుపల్లిరూరల్ (గరివిడి): స్వర్ణయుగాన్ని తలపించేలా రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పాలన సాగుతోందని ఆ పార్టీ నాయకులు అన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా గరివిడిలో వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నాయకులు కేక్ కట్‌చేసి వేడుకలు నిర్వహించారు. ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు ఎలకల అప్పలనాయుడు, నాయకుడు యడ్ల అప్పారావు,ఎంపీటీసీలు కడుమల రాంబాబు, కంది శ్రీనివాసరావు పాల్గొన్నారు.

దమ్మున్న నాయకుడు జగన్

శృంగవరపుకోట: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా ఎస్.కోట దేవీ జంక్షన్‌లో, కొత్తవలసలోని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు క్యాంపు ఆఫీస్‌లో ఆ పార్టీ నాయకులు మంగళవారం సంబరాలు నిర్వహించారు. ఎస్.కోట, వేపాడ, జామి, ఎల్.కోట, కొత్తవలస మండలాల నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే కడుబండి, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, కొప్పల వెలమకార్పొరేషన్ చైర్మన్ ఎస్.నాయుడుబాబు, డీసీసీబీ చైర్మన్ వి.చినరామునాయుడు, మాజీ ఎమ్మెల్యే హైమావతి కేకులు కట్ చేశారు. ఎమ్మెల్యే కడుబండి, ఎమ్మెల్సీ రఘురాజు మాట్లాడుతూ ఎన్ని ఇబ్బందులు ఎదురైనా అభివృద్ధి, సంక్షేమంలో సీఎం జగన్ రాజీపడడం లేదని అన్నారు. సీఎం జగన్ ఏర్పాటు చేసిన సచివాలయ, వలంటీర్ల వ్యవస్థలు, రైతు భరోసా కేంద్రాలను దేశంలో మిగిలిన రాష్ట్రాలు అన్నీ అద్భుతంగా చూస్తున్నాయన్నారు. సీఎం జగన్ దమ్మున్న నాయకుడు అని అన్నారు.

3 వేల బైకులతో ర్యాలీ

సంబరాల్లో భాగంగా, పేదల ఇళ్లను అపహాస్యం చేస్తూ చంద్రబాబునాయుడు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కొత్తవలసలోని ఆయన ఇంటి వద్ద నుంచి ఎస్.కోట వరకు మంగళవారం 3వేల బైకులతో భారీ ర్యాలీ నిర్వహించారు. కొత్తవలసలోని విజయనగరం రోడ్డులో అర్దాన్నపాలెం వద్ద ఉన్న ఎమ్మెల్యే కడుబండి ఇంటి నుంచి ఉదయం 9.30గంటలకు ఎస్.కోట నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో బైక్‌ర్యాలీ ప్రారంభమైంది. కొత్తవలస నుంచి ఎస్.కోట దేవీ జంక్షన్ వరకు సుమారు 40కిలోమీటర్ల మేర ర్యాలీ కొనసాగింది. దారి పొడువునా, ప్రతీ గ్రామం వద్ద వందల సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు స్వాగతం పలికారు. ఎస్.కోట దేవీ జంక్షన్‌లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కడుబండి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ పాలనలో ఎక్కడా అభివృద్ధి జరగలేదని చంద్రబాబు చెప్పడం సిగ్గుచేటని అన్నారు. జగన్ ఎన్ని పథకాలు పెట్టాడో చంద్రబాబు అన్ని అబద్ధాలు చెప్పాడన్నారు. 2014లో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు గాలికొదిలేశారని, మళ్లీ మహానాడులో తన అబద్ధాల చిట్టా విప్పాడన్నారు. పేదల ఇళ్ల కోసం జగన్ 72 గజాల స్థలం ఇస్తే, గతంలో 56గజాల స్థలం ఇచ్చిన చంద్రబాబు అది మరిచిపోయి ఇళ్లు ఎలా కట్టుకుంటారు..? అవి సమాధులే అనడం ఆత్మవంచన కాదా అని ప్రశ్నించారు. ఎస్.కోట నియోజకవర్గంలోని పేదల ఖాతాల్లో వివిధ సంక్షేమ పథకాల ద్వారా నాలుగేళ్లలో రూ.1000 కోట్లు నేరుగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం జమ చేసిందని, పేదలకు 10వేల ఇళ్లు ఇవ్వడం నిజం కాదా అని ప్రశ్నించారు. చంద్రబాబు బంగారం ఇస్తాను, ఇంటికో హెలికాప్టర్ ఇస్తానంటూ చెబితే నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు. ఎమ్మెల్సీ రఘురాజు మాట్లాడుతూ చంద్రబాబుకు పుట్టుకతో వచ్చిన బుద్ధి పుడకలతోగాని పోదని అన్నారు. వెలమ కార్పొరేషన్ చైర్మన్ నాయుడుబాబు, డీసీసీబీ చైర్మన్ వి.చినరామునాయుడు మాట్లాడుతూ ప్రభుత్వంపై ఎవరు ఎంత దుష్ప్రచారం చేసినా జనం నమ్మరని, జగనే మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని చెప్పారు.


శృంగవరపుకోట: కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ రఘురాజు తదితర నాయకులు


చీపురుపల్లి రూరల్: గరివిడిలో కేక్ కట్‌చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ప్రజల గుండెల్లో నిలిచిపోయేలా పాలన

గజపతినగరం: ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిలా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా గజపతినగరంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం సంబరాలు నిర్వహించారు. నాయకులతో కలిసి ఎమ్మెల్యే కేకు కట్ చేశారు. స్థానిక ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మేనిఫెస్టోలో పేర్కొన్న హామీల్లో 98 శాతం ఈ నాలుగేళ్ల పాలనలో సీఎం జగన్ అమలు చేశారని, అన్ని వర్గాలకు మేలు చేసేలా ఆయన పాలన సాగుతోందని అన్నారు. పేదలకు మేలు జరుగుతుంటే టీడీపీ నాయకులు చూసి ఓర్వలేక పోతున్నారని మండిపడ్డారు. ఎన్నికల సమయం దగ్గరపడుతుండడంతో చంద్రబాబు మళ్లీ ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని, ఆయన్ని ప్రజలు విశ్వసించడం లేదని అన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, గజపతినగరం, బొండపల్లి మండలాల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు బూడి వెంకటరావు, ఈదుబిల్లి కృష్ణ, బొండపల్లి, దత్తిరాజేరు మండలాల జెడ్పీటీసీలు రాపాక సూర్యప్రకాష్, రౌతు రాజేశ్వరి, బొండపల్లి, దత్తిరాజేరు మండలాల ఎంపీపీలు చల్లా చల్లం నాయుడు, సింహాద్రి అప్పలనాయుడు, నాయకులు మంత్రి అప్పలనాయుడు, బెల్లాన త్రినాథరావు, మడల సురేష్, రేగ సురేష్, దొగ్గ దేవుడుబాబు, ఎస్.పైడిరాజు పాల్గొన్నారు.

భూ రీసర్వేకు సహకరించండి


రీ సర్వేపై రైతులకు అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ కృష్ణంరాజు

వేపాడ: వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు-భూరక్ష పథకంలో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర భూరీసర్వేకు రైతులు అంతా సహకరించాలని తహసీల్దార్ ఎస్.కృష్ణంరాజు కోరారు. మండలంలోని అరిగిపాలెం, చామలాపల్లి పంచాయతీల్లో బుధవారం నుంచి రీసర్వే చేపట్టనున్న నేపథ్యంలో ఆయా గ్రామాల్లో మంగళవారం గ్రామసభలు నిర్వహించారు. చామలాపల్లిలో నిర్వహించిన సభలో తహసీల్దార్ మాట్లాడుతూ రీసర్వేతో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, రైతులంతా రీసర్వేను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సర్వే చేసే సమయంలో ఎవరి భూములు వద్ద వారు ఉంటూ సిబ్బందికి సహకరించాలని అన్నారు. అరిగిపాలెం గ్రామసభలో ఉపతహసీల్దార్ సన్యాసినాయుడు రైతులకు రీసర్వేపై అవగాహన కల్పించారు. ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలు


విజేత జట్టుకు షీల్డ్ అందజేస్తున్న నిర్వాహకులు

జామి: స్థానిక ఏబీ నగర్‌లో బోని సందీప్‌కుమార్ జ్ఞాపకార్థం సోమవారం రాత్రి ఫ్లడ్‌లైట్ల వెలుతురులో ఉత్తరాంధ్ర స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించారు. విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాల నుంచి పలు జట్లు పోటీల్లో పాల్గొన్నాయి. విజేతగా వీరభద్రపేట జట్టు, రన్నర్‌గా శ్రీకాకుళం జట్టు, తృతీయ స్థానంలో మల్లివీడు, నాలుగో స్థానంలో జామి ఉన్నత పాఠశాల జట్టు నిలిచాయి. విజేత జట్టుకు రూ.10వేలు, రన్నర్‌కు రూ.8వేలు, తృతీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.6వేలు, నాలుగో స్థానంలో నిలిచిన జట్టుకు రూ.4 వేలు చొప్పున నగదు ప్రోత్సాహకాలను నిర్వాహకులు అందజేశారు.


గ్రంథాలయానికి వాటర్ డిస్పెన్సర్ ఇస్తున్న శ్రీనివాస్

గ్రంథాలయానికి వితరణ

శృంగవరపుకోట: స్థానిక శాఖా గ్రంథాలయానికి పట్టణానికి చెందిన గణేష్ జ్యూయిలరీ అధినేత బి.శ్రీనివాస్ రూ.12 వేల విలువైన వాటర్ డిస్పెన్సర్‌ను వితరణ చేశారు. వాటర్ డిస్పెన్సర్ పరికరాలను లైబ్రేరియన్ డి.శ్రీధర్‌కు దాత మంగళవారం అందజేశారు. పలువురు పాఠకులు దాతకు కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామదేవతలకు మొక్కుల చెల్లింపు

జామి: మండలంలో గొడికొమ్ము గ్రామంలో గ్రామ దేవతలు పైడితల్లమ్మ, బంగారమ్మ అమ్మవారి పండగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. భక్తులు అమ్మవార్లకు ఘటాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పండగ సందర్భంగా బంధువులు, స్నేహితులతో గ్రామం సందడిగా మారిపోయింది.

సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం

గజపతినగరం: సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని గజపతినగరం హైస్కూల్ జంక్షన్ వద్ద సీఐటీయూ నాయకులు మంగళవారం నిర్వహించారు. సీఐటీయూ జెండాను ఎగుర వేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి వి.లక్ష్మి, నాయకుడు కె.కృష్ణ మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం సీఐటీయూ నిరంతరం పోరాటం చేస్తోందని అన్నారు.

అవినీతి రహిత ప్రజారంజక పాలన

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు


చీపురుపల్లిరూరల్: అర్తమూరులో పథకాలను వివరిస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు

చీపురుపల్లి రూరల్ (గరివిడి): ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అవినీతి రహిత, ప్రజారంజక పాలన అందిస్తున్నారని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతున్నారని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. గరివిడి మండలంలోని అర్తమూరు గ్రామంలో మంగళవారం సాయంత్రం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీ చైర్మన్ ఇంటింటికీ వెళ్లి పథకాలు అందుతున్నాయా లేదా, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ప్రజలను ఆరా తీశారు. ముందుగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. గ్రామంలో విద్యుత్ సమస్యను సర్పంచ్ పొన్నాడ కుమార్ జెడ్పీ చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లారు. సమస్యను పరిష్కరించాలని విద్యుత్‌శాఖ అధికారులకు జెడ్పీ చైర్మన్ సూచించారు. గ్రామంలో శివాలయం వీధి వరకు గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి రూ.22లక్షలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఎంపీడీఓ జి.భాస్కరరావు, తహసీల్దార్ టి.గోవింద్, ఎంపీటీసీ పతివాడ గురునాయుడు, వైస్ సర్పంచ్ గులివిందల పైడితల్లినాయుడు, ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు,వైస్ ఎంపీపీ గుడివాడ శ్రీరాములనాయుడు, కోనూరు, కాపుశంబాం పీఏసీఎస్‌ల అధ్యక్షులు ఎలకల అప్పలనాయుడు, లెంక శ్రీరాములు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం

లక్కవరపుకోట: ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తెలిపారు. వీరభద్రపేట గ్రామంలో మంగళవారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు చెప్పిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.ఎంపీడీఓ జ్ఞానేశ్వరరావు,ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు, సర్పంచ్, ఉప సర్పంచ్‌లు ఏడువాక పాపమ్మ, ఏడువాక కిశోర్, ఎంపీటీసీలు ఏడువాక లక్ష్మి,యడ్ల కిశోర్‌కుమార్ పాల్గొన్నారు.


గుర్ల: పథకాలను వివరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

బడుగు వర్గాల అభ్యున్నతే లక్ష్యం

గంట్యాడ: బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యమని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య ఈన్నారు. మండలంలోని కితుబర్తి గ్రామంలో మంగళవారం సాయంత్రం 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను ఆరా తీశారు. జెడ్పీటీసీ వర్రి నరసింహమూర్తి, ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, సర్పంచ్ రఘుమండ చినఅప్పలనాయుడు పాల్గొన్నారు.

పథకాలతో పేదల ఆర్థికాభివృద్ధి

గుర్ల: పేదల ఆర్థికాభివృద్ధే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యమని జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి. సూర్యనారాయణ రాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు పొట్నూరు సన్యాసినాయుడు అన్నారు. చింతపల్లిపేటలో రెండో రోజు మంగళవారం 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. నాయకులు బెల్లాన బంగారునాయుడు, బోళ్ల సుబ్రహ్మణ్యం, జమ్ము అప్పలనాయుడు, ఎంపీడీఓ కల్యాణి పాల్గొన్నారు.


గంట్యాడ: పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య


లక్కవరపుకోట: మహిళకు సీఎం జగన్ సందేశ పత్రాన్ని, ఎమ్మెల్యే శ్రీనివాసరావు

సంక్షేమ వారధులకు సత్కారం


శృంగవరపుకోట: వలంటీర్లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు ఎమ్మెల్సీ రఘురాజు తదితరులు


జామిలో వలంటీర్లను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు


దత్తిరాజేరు: ఇంగిలాపల్లిలో వలంటీర్లను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు

శృంగవరపుకోట: గ్రామ వలంటీర్లు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ నాయుడుబాబు అన్నారు. వలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా ఎస్.కోట మేజర్ పంచాయతీలోని సచివాలయం-2, 3 పరిధి వలంటీర్లను స్థానిక గౌరీ కల్యాణమండపంలో ఎంపీడీఓ శేషుబాబు నేతృత్వంలో మంగళవారం సన్మానించారు. ఎంపీపీ సోమేశ్వరరావు, జెడ్పీటీసీ వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ సుధారాజు, ఎస్.కోట సర్పంచ్ డి.సంతోషి కుమారి, వైస్‌సర్పంచ్ మోపాడ కుమార్ పాల్గొన్నారు.

జామి: మండల కేంద్రంలో గ్రామవలంటీర్లను ఉప సర్పంచ్ అల్లు పద్మ ఆధ్వర్యంలో మంగళవారం సన్మానించారు.ఎంపీడీఓ సతీష్, తహసీల్దార్ హేమంత్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి శ్రీదేవి పాల్గొన్నారు.

వలంటీర్ల వల్లే ప్రభుత్వానికి మంచి పేరు

దత్తిరాజేరు: వలంటీర్ల వల్లే ప్రభుత్వానికి మంచి పేరు వచ్చిందని ఎంపీపీ గేదెల సింహాద్రిఅప్పలనాయుడు, జెడ్పీటీసీ రౌతు రాజేశ్వరి అన్నారు. ఇంగిలాపల్లి, మరడాం సచివాలయాల్లో వలంటీర్లను మంగళవారం సన్మానించారు. వైస్ ఎంపీపీలు బమ్మిడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్, పంచాయతీ కార్యదర్శులు వెంకటరావు, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.